క్లుప్తంగా

నాగ వాహనంపై సుబ్రమణ్యేశ్వరస్వామి



పుత్తూరు రూరల్: సుబ్రమణ్యేశ్వరస్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం రాత్రి స్వామి, అమ్మవార్లు హంస వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. కార్యక్రమాలను ఆలయ ధర్మకర్త సుందరం పర్యవేక్షించారు.

లైన్‌మన్ సేవలు అభినందనీయం

శ్రీరంగరాజపురం: విద్యుత్ లైన్‌మన్‌గా విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ పొందిన మణివేలు సేవలు అభినందనీయమని ట్రాన్స్‌కో పుత్తూరు ఈఈ చిన్నరెడ్డెప్ప అన్నారు. ఎస్ఎల్వీ కల్యాణ మండపంలో లైన్‌మన్ ఉద్యోగ విరమణ సన్మానసభ ఏర్పాటు చేశారు. ఈ సభలో ముఖ్యఅతిథిగా ఈఈ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ 37 ఏళ్లుగా అంకితభావంతో విధులు నిర్వహిస్తూ ప్రజలకు నిత్యం మణివేలు సేవలు చేశారని కొనియాడారు. అనంతరం ట్రాన్స్‌కో అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు మణివేలును ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏడీ నాగరాజు, ఏఈ గిరిబాబు, లైన్‌మన్ లక్ష్మీపతి, రవి, శివాజీ నాయుడు, రాధాకృష్ణ, దాము, నాగరాజు, వంశీ, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి సేద్యంతోనే భూ ఆరోగ్యం సాధ్యం



కార్వేటినగరం: ప్రకృతి వ్యవసాయంతో భూ ఆరోగ్యం సాధ్యమని ప్రకృతి వ్యవసాయాధికారి ప్రతాప్ అన్నారు. మంగళవారం మండలంలోని ఎంఎం విలాసం పంచాయతీ ఎస్ఆర్ కండ్రిగలో రైతులకు ఏపీపీఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించారు. అనంతరం ర్యాలీ చేశారు. ఆయన మాట్లాడుతూ అతి తక్కువ పెట్టుబడితో అధిక లాభాల సాధించడానికి ప్రకృతి వ్యవసాయం ఎంతో దోహద పడుతుందన్నారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా వచ్చిన ఉత్పత్తులు స్వీకరిస్తే సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంసీఏ సురేష్, ఐఆర్‌పీ మురళి, ఏఈఓ హేమాద్రి పాల్గొన్నారు.

రక్తహీనత నివారణకు దాతలు ముందుకు రావాలి



కోడిగుడ్లు పంపిణీ చేస్తున్న దాతలు, నేతలు

కార్వేటినగరం: రక్తహీనత నివారణకు దాతలు ముందుకు రావాలని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ ధనంజయవర్మ అన్నారు. మంగళవారం మండలంలోని తూర్పు ఏఎడబ్ల్యూ గ్రామానికి చెందిన తిరుములనాథ్, వాసంతి దంపతుల కుమారుడు సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ అభిషేక్ గర్భిణులు, పిల్లలకు వెయ్యి కోడిగుడ్లు వితరణ చేశారు. ఆయన మాట్లాడుతూ బాలింతలు, గర్భిణులు, అంగన్‌వాడీ పిల్లల్లో రక్తహీనతను అరికట్టేందుకు ప్రభుత్వం కోడిగుడ్లతోపాటు పౌష్టికాహారాన్ని అందిస్తోందన్నారు. రక్తహీనతతో బాధపడుతున్న వారికి అదనంగా కోడిగుడ్లు అందించడానికి అభిషేక్ ముందుకు రావడం అభినందనీయమన్నారు. సీడీపీఓ పద్మసునంద మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలో సిబ్బంది రక్తహీనత కలిగిన పిల్లలు, గర్భిణులు, బా లింతలు, బరువు తక్కువ ఉన్న పిల్లలను గు ర్తించి, వారి వివరాలను నమోదు చేయాల్సిన అవసరం ఉందన్నారు. పర్యవేక్షకులు షామిలి, ఇందిర పాల్గొన్నారు.

అడవికి నిప్పు.. మనుగడకు ముప్పు

ఔషధ మూలికలు.. ఫలాల నిచ్చే చెట్లు.. అందులో విహరించే పలు వన్యప్రాణులు.. ఆహ్లాదాన్ని ఇచ్చే ప్రకృతి.. వెరసి పచ్చదనం పంచే అడవులు గంగాధర నెల్లూరు నియోజకవర్గం సొంతం. అయితే అలాంటి అటవీ సంపదకు నిప్పు.. మానవాళి మనుగడకే ముప్పుగా పరిణమిస్తోంది. దీన్ని దృష్టిలో ఉంచుకుని స్వార్థపరులు..ఆకతాయిల నుంచి వాటిని పరిరక్షించుకోవాల్సి ఉంది.

- అడవులకు నిప్పు
- కాలిబూడిదవుతున్న సంపద
- చోద్యం చూస్తున్న అటవీశాఖ అధికారులు



సామిరెడ్డికండ్రిగ సమీపంలో కాలుతున్న అడవులు



గతంలో కాలిపోయిన వైఎస్సార్ ఎస్టీ కాలనీ(ఫైల్)

వెదురుకుప్పం: వేసవి ప్రారంభంలోనే ఎండలు మండుతున్నాయి. ప్రకృతిసిద్ధంగా ఏర్పడిన అడవులు కొందరి స్వార్థం, ఆకతాయిల వికృత చేష్టలకు బుగ్గి పాలవుతున్నాయి. వేసవి వస్తే అడువులకు నిప్పు పెట్టడం ఆనవాయితీగా వస్తోంది. పచ్చ గడ్డి వస్తుందనే భ్రమతో అటవీ శివారు గ్రామాల్లో గొర్రెలు, మేకలు, పశుపోషకులు అడవులకు నిప్పు పెట్టడం షరామామూలైంది. పచ్చగడ్డి వస్తుందనే మాట అటుంచితే తద్వారా అనేక అనర్థాలు, ముప్పు సంభవిస్తున్నట్లు ప్రకృతి ప్రేమికులు అంటున్నారు. అడవులకు నిప్పు పెట్టడంతో అక్కడున్న జీవరాశులతోపాటు అటవీ ఫలాలు, ఔషధ గుణాలు కలిగిన చెట్లు మంటల్లో మాడి మసైపోతున్నాయి. పర్యవసానంగా స్వచ్ఛమైన గాలి కూడా గగనమైపోయినా ఆశ్చర్యపడాల్సిన అవసరం లేదని పలువురు అభిప్రాయపడుతున్నారు. గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో సుమారు 85 వేల హెక్టార్ల విస్తీర్ణంలో అడవులు ఉన్నాయి. ఇందులో కార్వేటినగరం, శ్రీరంగరాజపురం, వెదురుకుప్పం మండలాల్లోని అధిక శాతం, గంగాధరనెల్లూరు, పాలసముద్రం, పెనుమూరులో తక్కువ శాతం విస్తీర్ణంలో అడవులు ఉన్నాయి. ఇవి నిత్యం మంటల్లో ఆహుతవుతున్నాయి. ప్రధానంగా చెంచుగుడి, ఎర్రగుంట, ఎర్రమరాజుపల్లె, నల్లవెంగనపల్లె గ్రామాలతో పాటు పలు ప్రాంతాల్లో ఉన్న అడవులు ఏటా కాలిపోతున్నాయి.

ఆందోళనలో సమీప గ్రామాల ప్రజలు

అడవులకు నిప్పు పెడుతుండడంతో అడవికి సమీపంలోని పంట పొలాలు అగ్నికి ఆహుతవుతున్నాయి. అటవీ సమీప గ్రామాల్లోని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. అందులో మచ్చుకు కొన్ని..

- గతంలో నల్లవెంగనపల్లె గ్రామానికి సమీపంలోని అటవీ ప్రాంతానికి నిప్పు పెట్టడంతో పక్కనే ఉన్న మామిడి చెట్లు కాలిపోయి నష్టాల పాలైనట్లు బాధిత రైతులు ఆవేదన చెందారు.
- శ్రీరంగరాజపురం మండలం డీకే మర్రిపల్లె గ్రామ సమీపంలోని అడవికి గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో గ్రామానికి చెందిన కన్నయ్య, చంద్రబాబుకు చెందిన 5 ఎకరాల పొలంలోని సుమారు వంద మామిడి చెట్లు కాలిపోయాయి.
- అడవులకు అగ్గి పెట్టడంతో నిప్పులు ఎగిసి పడి సమీపంలో ఉన్న వైఎస్సార్ యానాది కాలనీ పూర్తిగా కాలి బూడిదైంది. ఈ ప్రమాదంలో గొర్రెలు కూడా మంటల్లో సజీవదహనమయ్యాయి. అడవులకు నిప్పు పెడుతున్న విషయమై ఎఫ్ఆర్వో చంద్రశేఖర్‌ను వివరణ కోరగా అడవులను సంరక్షించుకోవడం కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. అడవులకు నిప్పు పెట్టడం చట్ట వ్యతిరేకమని, ఎక్కడైనా అడవులకు నిప్పు పెడుతున్నట్లు తమ దృష్టికి వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజల్లో చైతన్యం తీసుకువస్తామని, వారు కూడా తమకు సహకరించాలన్నారు.

చైతన్యం తీసుకురావాలి



అడవులకు నిప్పు పెట్టడంతో కలిగే అనర్థాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి. పచ్చని అడవులు ఉంటే వాతావరణం చల్లగా ఉండడమే గాక వర్షాలు కూడా వస్తోంది. అడవులను రక్షించేందుకు ప్రభుత్వం కోట్లు వెచ్చిస్తున్నా ఇలా కాలి బూడిద పాలవడం విచాకరం.

–వెంకటేష్, అగ్గిచేనుపల్లె

అధికారుల అలసత్వం



అడవులకు నిప్పు పెట్టకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సిన అధికారులు అలసత్వం వహిస్తున్నారు. అసలు సిబ్బంది అడవుల్లో పర్యటించడం లేదు. పర్యవేక్షణ లేదు. తద్వారా అనేక నష్టాలు సంభవిస్తున్నాయి. అటవీ సంపద నాశనం అవుతున్నా అధికారుల్లో చలనం లేదు. –జాకబ్, సామాజిక కార్యకర్త, బీఎంవీపల్లె

నేటి నుంచి గాలికుంటు నిరోధక టీకాలు

గంగాధరనెల్లూరు: పశువులకు గాలి కుంటు వ్యాధి సోకకుండా వ్యాధి నిరోధక టీకాలు వేస్తామని ఎస్ఎస్‌కొండ పశువైద్యాధికారి డాక్టర్ మాధవి, ఎట్టేరి పశువైద్యాధికారి డాక్టర్ నాగాంజనేయులు తెలిపారు. మంగళవారం వారు స్థానిక విలేకర్లతో మాట్లాడారు. ఈ నెల ఒకటి నుంచి 31వ తేదీ వరకు పశువులకు టీకాలు వేస్తామన్నారు. రైతులు పశువుల్లో పాడి తగ్గి పోతుందనే అపోహలు వీడి టీకాలు వేయించాలన్నారు.

నేడు గృహ సారథులకు శిక్షణ

కార్వేటినగరం: మండలంలోని సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులకు బుధవారం మధ్యాహ్నం 2 గంటలకు మండల కేంద్రంలోని ఓ ప్రైవేటు కల్యాణ మండపంలో శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు ఏఎంసీ చైర్మన్ బండి కమలాకర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ సచివాలయ కన్వీనర్లు, గృహసారథులకు నిర్వహించే శిక్షణకు ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి ముఖ్యఅతిథిగా హాజరవుతారని తెలిపారు. మండలంలోని వైఎస్సార్ సీపీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, గృహసారథులు, తప్పకుండా హాజరు కావాలని కోరారు.

భక్తాంజనేయస్వామికి విశేష పూజలు



గంగాధరనెల్లూరు: వేపంజేరిలోని దశావతార పుష్కరిణి ఆవరణలో ఉన్న భక్తాంజనేయ స్వామి ఆలయంలో మంగళవారం విశేష పూజలు నిర్వహించారు. ఉదయం స్వామి వారికి సుగంధభరిత పుష్పా లు, వడమాల, ఆకు మాల సమర్పించారు. కర్పూరహారతులిచ్చి పూజలు చేశారు. అనంతరం గోశాలలో గోపూజ చేశారు. భక్తులు గోమాతకు పూజలు చేసి ప్రదక్షిణలు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి, స్వామివారిని దర్శించుకున్నారు.

వైఎస్సార్‌సీపీ అండగా ఉంటుంది



చిరంజీవి కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న మంత్రి ఆర్కే రోజా

పుత్తూరు రూరల్: ఆత్మీయులను కోల్పోయిన వారి కుటుంబాలకు వైఎస్సార్ సీపీ అండగా ఉంటుందని పర్యాటక శాఖ మంత్రి ఆర్కే రోజా భరోసా ఇచ్చారు. మంగళవారం మున్సిపాలిటీ 12వ వార్డు చిన్నబ్బనాయుడుకండ్రిగకు చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు చిరంజీవి యాదవ్ కుటుంబ సభ్యులను మంత్రి పరామర్శించారు. చిరంజీవి తండ్రి సుబ్రమణ్యం మండడి ఇటీవల మృతి చెందడంతో గ్రామానికి వెళ్లి పరామర్శించారు. మంత్రి మాట్లాడుతూ ఆప్తులను కోల్పోయినప్పుడే మనోధైర్యంతో కుటుంబ బాధ్యతలను స్వీకరించి, ముందుకెళ్లాలని పేర్కొన్నారు. నాయకులకు, కార్యకర్తలకు పార్టీ అన్ని వేళలా అండగా ఉంటుందని భరోసా కల్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ హరి, కౌన్సిలర్లు బాలాజీ, చిట్టిబాబు, పార్టీ నాయకులు రవీంద్ర, జనార్దన్‌యాదవ్, అన్నా లోకనాథం, ప్రసాద్, బుజ్జీ, ఉదయ్‌కుమార్, కడియాలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

బాలగురునాథీశ్వరుడికి ప్రత్యేక పూజలు



దీపారాధనలు చేస్తున్న అర్చకులు

పాలసముద్రం : మండలంలోని రాచపాళెంలో ఉన్న బాలగురునాథీశ్వరస్వామివారికి మంగళవారం అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం స్వామివారికి నిత్యకైంకర్యాలు నిర్వహించారు. మధ్యాహ్నం స్వామివారికి కావాల్సిన పూజసామగ్రిని మంగళవాయిద్యాల నడుమ గ్రామంలో ఊరేగించి, స్వామివారికి సమర్పించారు. వేదపండితులు స్వామివారికి విశేషాలంకరణ చేసి, ప్రత్యేక దీపారదన, పూజలు చేశారు. సంతానం లేని మహిళలు, మాంగళ్య సౌభాగ్యం కలగని యువతులు పిండి దీపాలు వెలిగించి, స్వామివారిని ఆరాధించారు.

సమయపాలన పాటించాలి



రికార్డులు పరిశీలిస్తున్న ఎంపీడీఓ విద్యావతి

పాలసముద్రం : మండలంలోని సచివాలయ ఉద్యోగులు బాధ్యతగా పనిచేయడంతోపాటు సమపాలన పాటించాలని ఎంపీడీఓ ఎస్ విద్యావతి తెలిపారు. మంగళవారం నరసింహపురం గ్రామ సచివాలయాన్ని ఆమె తనిఖీ చేశారు. సచివాలయ ఉద్యోగులు బాధ్యతగా పనిచేసి ప్రజల సమస్యలను పరిష్కరించాలన్నారు. ప్రజా సమస్యలను క్షేత్రస్థాయిలో పరిష్కరించడానికే ప్రభుత్వం సచివాలయ వ్యవస్థ తీసుకొచ్చిందన్నారు. పలువురు నిరుద్యోగులకు ప్రభుత్వం చిన్న వయస్సులోనే ఉద్యోగ అవకాశం కల్పించిందని, దాన్ని సద్వినియోగం చేసుకుంటూ, ప్రజలకు సేవ చేయాలన్నారు. సమస్యల పరిష్కారం కోసం సచివాలయాలకు వచ్చే వారితో స్నేహభావంగా మెలగి, వారి సమస్యలను పరిష్కరించాలని తెలిపారు. అనంతరం రికార్డులు పరిశీలించారు. పంచాయతీ కార్యదర్శి ధరణి, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఓటర్ల జాబితా పరిశీలన



ఓటర్ల జాబితా పరిశీలిస్తున్న అధికారులు

నగరి : ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధిత ఓటర్ల జాబితా రెండు సెట్లు నగరి రెవెన్యూ కార్యాలయానికి చేరాయి. ఆ జాబితాలో నమోదు చేసిన వివరాలను తహసీల్దార్, రిటర్నింగ్ అధికారి చంద్రశేఖర్‌రెడ్డి సమక్షంలో రెవెన్యూ అధికారులు పరిశీలించారు. ఎలాంటి అవకతవకలు లేకుండా ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తున్నట్లు తహసీల్దార్ తెలిపారు.

మొబైల్ ఆధార్ క్యాంప్‌లు సద్వినియోగం చేసుకోవాలి



ఆధార్‌లో మార్పులు, చేర్పులు చేస్తున్న డీఏ శివ

పాలసముద్రం : ఆధార్ కార్డు అప్‌డేట్, మార్పులు, చేర్పుల కోసం ప్రజలకు ఇబ్బందులు తప్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం మొబైల్ ఆధార్ క్యాంప్ ఏర్పాటు చేస్తోందని, వాటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మండల విస్తరణాధికారి రమేష్ తెలిపారు. మంగళవారం కృష్ణజిమ్మాపురం సచివాలయంలో పంచాయతీ కార్యదర్శి శంకర్ అధ్యక్షతన మొబైల్ ఆధార్ క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించాలనే ఉద్దేశంతో సచివాలయాల్లో ప్రభుత్వం మొబైల్ ఆధార్ క్యాంప్ ఏర్పాటు చేసిందన్నారు. గతంలో ఆధార్ అప్‌డేట్, మార్పులు, చేర్పులు, కోసం బ్యాంకులు, పోస్టాఫీసులు, అనుమతి ఉన్న కేంద్రాల వద్దకు వెళ్లి, గంటల కొద్ది వేచి ఉండాల్సి వచ్చేదన్నారు. అలాంటి పరిస్థితి లేకుండా చేసేందుకు ప్రభుత్వం వీటిని ఏర్పాటు చేయడంతో ప్రజల్లో విశేష స్పందన కన్పిస్తోందన్నారు. డిజిటల్ అసిస్టెంట్ శివ, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు పాల్గొన్నారు.

జగనన్న చేదోడుతో ఊరట



పుత్తూరు: ర్యాలీ చేస్తున్న మహిళా టైలర్లు



నగరి: ర్యాలీ చేస్తున్న టైలర్ల సంఘు సభ్యులు

– ఘనంగా టైలర్స్ డే

పుత్తూరు రూరల్: జగనన్న చేదోడు పథకం తమకు ఎంతో ఊరటనిస్తోందని టైలర్స్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక మహిళ టైలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్, శ్రీలక్ష్మీవినాయక టైలర్స్ కోఆపరేటివ్ సొసైటీ సభ్యులు వేర్వేరుగా టైలర్స్‌డే జరుపుకున్నారు. అనంతరం కళ్యాణపురంలోని అనాథ వృద్ధాశ్రమంలో మహిళలకు చీరలు పంపిణీ చేశారు. అసోసియేషన్ అధ్యక్షురాలు నాగరత్న, ఉపాధ్యక్షురాలు పుష్పలత, కార్యదర్శి భావన, సభ్యులు రజిని, శైలజ, ప్రియ, మమత, గాయత్రి, పవిత్ర, నిర్మల, తులసి, లక్ష్మీ పాల్గొన్నారు. కోఆపరేటివ్ సొసైటీ సభ్యులు స్థానిక మదర్ థెరిసా బధిర పాఠశాల విద్యార్థులకు భోజనం అందజేశారు. బజారు వీధిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కౌన్సిలర్ నరసింహారావు టైలర్స్‌ను సత్కరించారు. అనంతరం పట్టణంలో ర్యాలీ చేశారు. సొసైటీ అధ్యక్షుడు భాస్కర్, ఉపాధ్యక్షుడు వెంకటముని, కార్యదర్శి రమేష్, ట్రెజరర్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

చేదోడుతో అభయం మెండు

నగరి : జగనన్న చేదోడు... అభయం మెండు అని టైలర్స్ అసోసియేషన్ వారు ప్రపంచ టైలర్ల దినోత్సవం జరుపుకున్నారు. మంగళవారం ఓంశక్తి ఆలయం నుంచి బస్టాండ్ ప్రాంగణం వరకు టైలర్స్ సంఘం ఆధ్వర్యంలో ర్యాలీ చేశారు. సంఘం అధ్యక్ష కార్యదర్శులు అయూబ్‌బాషా, వీరయ్య, ఉపాధ్యక్షులు ఉమాపతి, ఉపకార్యదర్శి జగన్నాథం, కోశాధికారి కె. కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

శాస్త్రీయ దృక్పథం పెంపొందించాలి



కార్వేటినగరం: నమూనాలను తిలకిస్తున్న డైట్ ప్రిన్సిపల్ పురుషోత్తం



జీడీనెల్లూరు: నమూనాలను పరిశీలిస్తున్న ఎంఈఓ రాజేంద్రన్



నగరి: పుదుపేట జెడ్పీహెచ్ఎస్‌లో నమూనాలను తిలకిస్తున్న డీఈఓ, ఎంఈఓ

కార్వేటినగరం: విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొందించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని జిల్లా విద్యాశిక్షణ సంస్థ (డైట్) ప్రిన్సిపల్ శ్రీరాం పురుషోత్తం అన్నారు. జాతీయ సైన్స్ డే సందర్భంగా మంగళవారం డైట్‌లో ఏర్పాటు చేసిన వైజ్ఞానిక ప్రదర్శనను ఆయన ప్రారంభించి, సైన్స్ నమూనాలను తిలకించారు. ఆర్కే ఎస్సార్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, టీకేఎం పేట ఉన్నత పాటశాల, కత్తెరపల్లె, పాదిరికుప్పం ఉన్నత పాఠశాలల్లో ఏర్పాటు చేసిన సైన్స్ ప్రదర్శనను ఎంఈఓ విజయకుమార్, ఆయా పాఠశాల హెచ్‌లు వైవీ వసుమతీదేవీ, హేమారెడ్డి, నాధమునిరెడ్డి, లలితకుమారి ప్రారంభించారు. అలాగే ప్రభుత్వ డిగ్రీకళాశాల సైన్సు విభాగం ఆధ్వర్యంలో సైన్స్‌డే నిర్వహించారు. ప్రిన్సిపల్ డాక్టర్ విజయులురెడ్డి, అధ్యాపకులు సీఎస్ లత, కార్తీక, లావణ్య, విష్ణుప్రియ, లోకేష్ పాల్గొన్నారు.

సీవీ రామన్ ఆదర్శం కావాలి

గంగాధరనెల్లూరు: విద్యార్థులకు నోబుల్ అవార్డు గ్రహీత సీవీ రామన్ ఆదర్శం కావాలని ఎంఈఓ రాజేంద్రన్ కోరారు. మండలంలోని గంగాధరనెల్లూరు, నెల్లేపల్లె, తూగుండ్రం జెడ్పీ ఉన్నత పాఠశాలల్లో మంగళవారం జాతీయ సైన్స్ దినోత్సవం జరుపుకున్నారు. గంగాధరనెల్లూరులో ఎంఈఓ రాజేంద్రన్ రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నమూనాలను ప్రదర్శించారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు.

మంచి శాస్త్రవేత్తలు ఎదగాలి

పాలసముద్రం: ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు మంచి శాస్త్రవేత్తలుగా ఎదగాలంటే సైన్స్‌లో ముందంజలో ఉండాలని చిత్తూరు సమగ్ర శిక్ష ప్రణాళిక సమన్వయకర్త గుణశేఖర్‌రెడ్డి, ఎంఈఓ రాజేంద్ర ప్రసాద్ తెలిపారు. మంగళవారం బలికండ్రిగ జెడ్పీ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం మనోహర్‌నాయుడు ఆధ్వర్యంలో జాతీయ సైన్స్ దినోత్సవం జరుపుకున్నారు. ఉత్తమ నమూనాలు ప్రదర్శించిన పి.సునీత, హరి, సైన్స్ ఉపాధ్యాయులను జిల్లా అధికారులు సన్మానం చేశారు. చిత్తూరు సమగ్ర శిక్ష ప్రత్యామ్నాయ పాఠశాలల సమన్వయ కర్త అజయ్ కుమార్ రెడ్డి, జిల్లా సమగ్రశిక్ష అస్టెంట్ సీఎంఓ ఉదయలక్ష్మి పాల్గొన్నారు.

నైపుణ్యాల వెలికితీతకే సైన్స్ మేళాలు

శ్రీరంగరాజపురం : విద్యార్థుల్లో నైపుణ్యాలను వెలికితీయడానికే సైన్స్ మేళా నిర్వహించామని ఎంఈఓ అరుణాచలం రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని చిన్నమాకుల పల్లె, కొత్తపల్లెమిట్ట, ఎస్సార్‌పురం, గంగమ్మగుడి, పుల్లూరు, ఎస్ఆర్ పురం సైన్స్ దినోత్సవం నిర్వహించారు.

ఘనంగా సైన్స్ దినోత్సవం

వెదురుకుప్పం: జాతీయ సైన్స్ దినోత్సవాన్ని మండల కేంద్రంలోని జెడ్పీ హైస్కూల్, దేవళంపేట హైస్కూల్, సోక్రటీస్ ఇంగ్లిషు మీడియం స్కూల్‌లో ఘనంగా జరుపుకున్నారు. వెదురుకుప్పంలో హెచ్‌ఎం వెంకటరమణారెడ్డి సైన్స్ మేళాను ప్రారంభించారు. ఉపాధ్యాయులు పురుషోత్తం, కల్పన, సుభాష్, లోకనాథం, పరమాత్మయ్య, కమలనాభన్, బండి ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు. చవటగుంటలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ అన్నపూర్ణశారద ఆధ్వర్యంలో సైన్స్ డే జరుపుకున్నారు.

సమాజ అభ్యున్నతికి విజ్ఞానశాస్త్రం

పుత్తూరు రూరల్: సమాజ అభ్యున్నతికి విజ్ఞానశాస్త్రం ఉపయోగపడాలని ఎస్ఆర్ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి.శ్రీనివాసులురెడ్డి పేర్కొన్నారు. మంగళవారం కళాశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం జరుపుకున్నారు. విద్యార్థులకు పోటీలు నిర్వహించి, విజేతలకు సర్టిఫికెట్లు అందజేశారు. అధ్యాపకులు వీరయ్య, హరిబాబు, శాంసన్‌రాజు, సాయివెంకటేష్, రమేష్‌బాబు, బంగారుబాబు, సురేష్ బాబు, సుజల, స్వప్న పాల్గొన్నారు.

మానవాళి పురోగతికి సైన్స్ తోడ్పాటు

విజయపురం : మానవాళి పురోగతికి సైన్స్ తో డ్పడుతుందని ఎంఈఓ ఆంజనేయులు అన్నారు. జాతీయ సైన్స్ దినోత్సవం నిర్వహించారు. విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. హెచ్‌ఎం గోవిందరాజులు, టీచర్లు ఉమాశంకర్, రమ, విజయ్, రుద్రమూర్తి, మల్లేశ్వరి, వెంకటరమ ణ, షణ్ముగం, ఢిల్లీ బాబు పాల్గొన్నారు.



విజయపురం: మేళాను తిలకిస్తున్న ఎంఈఓ



బహుమతులు ప్రదానం చేస్తున్న ఎంఈఓ



నగరి: నమూనాలు ప్రదర్శిస్తున్న విద్యార్థులు

ప్రతిభ కనపరచాలి

నింద్ర: విద్యార్థులు సైన్స్‌లో ప్రతిభ కనపరచాలని ఎంఈఓ నారాయణ అన్నారు. మండలంలో సైన్స్ దినోత్సవం నిర్వహించారు. హెచ్‌ఎం శివయ్య, టీచర్లు సురేష్, రుద్రమూర్తి, మేరీలత పాల్గొన్నారు.

సైన్స్ మానవ జీవితంలో మిళితం

నగరి : సైన్స్ మన జీవితంలో మిళితమై ఉందని ప్రభుత్వ డిగ్రీకళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్.వేణుగోపాల్ అన్నారు. మంగళవారం విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్ పోటీలు, ప్రయోగాల ప్రదర్శనలో పోటీలు నిర్వహించారు. ప్రతిభ చూపిన వారికి బహుమతులు అందజేశారు. సుహాసిని, రమేష్, ఇందిరా ప్రియదర్శిని, అరుణకుమారి, శివలక్ష్మి, మునికుమారి, నరసయ్య, మున్వర్, భాస్కర్‌రాజు పాల్గొన్నారు. నగరి మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో సైన్స్ దినోత్సవం నిర్వహించారు. డీఈఓ విజయేంద్రరావు, ఎంఈఓ శ్రీదేవి పాల్గొన్నారు.



పాలసముద్రం: అధికారులను సన్మానిస్తున్న టీచర్లు



వెదురుకుప్పంలో..



పుత్తూరు రూరల్: సర్టిఫికెట్లు అందజేస్తున్న ప్రిన్సిపల్